W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



20-2-2026

వరంగల్

## సమాజ మార్పుకు పంచ పరివార్



ప్రస్తుత సమాజంలో సమూల మార్పుకు ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పంచపరివర్తన్" పేరుతో ఐదు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అఖిల భారతీయ కార్యకారిణి సదస్యులు వారణాసి రామ్ మాధవ్ అన్నారు. ఆర్.ఎస్.ఎస్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ మహానగర శాఖ హంటర్ రోడ్ లోని ఒక ప్రైవేట్ వేడుకల మందిరంలో బుధవారం రాత్రి నిర్వహించిన ప్రముఖులతో సంభాషణ కార్యక్రమంలో రామ్ మాధవ్ ప్రసంగించారు.

05



# పసి హృదయాలను గెలుచుకున్న జనగామ కలెక్టర్

- జనగామ కలెక్టరేట్‌లో శిశు సంరక్షణా కేంద్రం ఏర్పాటు
- చిన్నారులతో కలిసి ప్రారంభించిన కలెక్టర్, డీసీపీ
- సంతోషాన్ని వ్యక్త పరుస్తున్న మహిళా ఉద్యోగులు

చిన్నపిల్లలు ఉన్న మహిళా ఉద్యోగులు ఉద్యోగరీత్యా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే తమ పిల్లల్ని డే కేర్ సెంటర్ లో విడిచిపెట్టి నెలకు వేల రూపాయలను ఖర్చు చేస్తూ పిల్లల అలనా పాలన చూసుకోలేక వారు అనుభవించే మానసిక వేదన వర్ణనాతీతం. అంతా ఖర్చు చేసిన కూడా అక్కడ తమ పిల్లలు ఎలా ఉన్నారో అని అమ్మ మనసు విలవిలలాడుతూ ఉంటుంది.మరి కొంత మంది మహిళా ఉద్యోగులు తమ పిల్లలను అమ్మమ్మ, నానమ్మ దగ్గర వదిలి రావడం తప్పని పరిస్థితి. విధుల్లో నిమగ్నం అయినప్పటికీ పాపం ఆ తల్లి మనసు తమ చిన్నారి మీదకు లాగకుండా ఉండడం సహజం. అలాంటి తల్లుల బాధను తీర్చాలని వారు పని చేస్తున్న ఆఫీస్ లోనే తమ బిడ్డలను చూసుకునే వెసులుబాటు కల్పించాలన్న ఉద్దేశంతో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కలెక్టరేట్ లో వివిధ శాఖల్లో విధులు నిర్వహించే మహిళా ఉద్యోగుల చిన్నారుల కోసం కార్పొరేట్ స్థాయి లో ఉండేవిధంగా శిశు సంరక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.



03

- జనగామ మహా



06

## 10వ తరగతి విద్యార్థుల శాతం పెంచాలి

వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంఈవోలు, హెడ్ మాస్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు పాల్గొని 10వ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.



04

## వైభవంగా శివాజీ జయంతి

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించబడ్డాయి. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన వీర శివాజీ యాత్ర"కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే నాయిని అల్లుడు కాంగ్రెస్ యువనేత విష్ణు రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం తో పాటు భారీ బైక్ ర్యాలీ ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది.



04

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

భూపాలపల్లి జిల్లా రేగొండ మండల పరిధి లోని ప్రాచీన ప్రసిద్ధిగాంచిన కోడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి విగ్రహ పున: ప్రతిష్టాపన, తో పాటు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆహ్వానం మేరకు గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కుటుంబ సమేతంగా దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి

## వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు గురువారం ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ వర్ధన్నపేట 2 లలో పర్యటించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఇటీవల సంక్రమిత వ్యాధులు జ్వరము, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ మొదలగు వ్యాధులు వస్తున్నాయని తెలుసు కొని వాటిని నివారించడానికి తగిన సూచనలు చేసి సిబ్బందిని అప్రమత్తత చేయడం జరిగింది. ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట డి సి హెచ్ స్ డాక్టర్ రామ్మూర్తి ద్వారా వ్యాధిగ్రస్తుల వివరాలను తెలుసుకొని తగిన సూచనలు చేయడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న సిబ్బంది ఇంటింటి సర్వే ద్వారా ఎవరైనా ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారి పేరును నమోదు చేసుకొని వైద్యాధికారి వద్దకు తీసుకు వెళ్లి పరీక్షలు చికిత్సలు సరైన సమయానికి అందించి ప్రజలకు అనారోగ్య సమస్యలు రాకుండా చూడాలని తెలిపినారు ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు అందరూ వారి వారి యొక్క ఉద్యోగ ధర్మమును సమయ పాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కోరారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వివరించినట్లయితే వారి పైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని వ్యాధులకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు కూడా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వివరించిన ఆరోగ్య సూత్రాలను పాటించి వ్యాధులకు గురికాకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రామ్మూర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి వైద్యాధికారి డాక్టర్ అరుణ్ చంద్ర సిసి నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ కు ఎంపికైన వికాస్ యాదవ్

## అభినందించిన చిప్ప వెంకటేశ్వర్లు నేత





**వరంగల్ మహా:** మణి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ లో మాస్టర్ మణికంఠ ఇచ్చిన శిక్షణలో వేల్పుల వికాస్ యాదవ్ సీఎం కప్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కిక్ బాక్సింగ్ విభాగంలో వరంగల్ జిల్లా నుండి డిస్టిక్ లెవెల్ సెలక్షన్ బ్రిలియంట్ హైస్కూల్ లో జరుగగా కొత్తవాడ 23వ డివిజన్ ప్రాంతానికి చెందిన వేల్పుల రాణి, అనిల్ యాదవ్ ల ప్రథమ కుమారుడు ఏవివీ హైస్కూల్ వరంగల్ లో 8 వ తరగతి చదువుతూ ఈ పోటీలకు ఎంపిక అవడం జరిగింది. గచ్చిబౌలి స్టేడియం, హైదరాబాద్ లో ఈ నెల 20, 21వ తేదీలో జరిగే ఫైనల్ పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వికాస్ యాదవ్ ను 23వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శాలువాతో సత్కరించి అభినందించారు. వికాస్ యాదవ్ చదువు తో పాటు క్రీడల్లో రాణించడం శుభ పరిణామం అని అన్నారు. వికాస్ యాదవ్ గతం లో ముంబై, గోవా, మధ్యప్రదేశ్, చెన్నై, కోల్కత్తా, హైదరాబాద్, ఖమ్మం వంటి ప్రదేశాలలో పాల్గొని అనేక మెడల్స్ సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సీఎం కప్ కూడా గెలిచి తెలంగాణ రాష్ట్రం లో వరంగల్ జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొల్లు సతీష్ కుమార్ , సురేష్, నంబి మురళి, దేవర రాము పాల్గొన్నారు.



# సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలో చేరికలు

**తొర్రూరు,మహా:** తొర్రూరు మండలంలోని నాంచారి మూడు గ్రామానికి చెందిన బంగారు శ్రీను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కు రాజీనామా చేసి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ మాతృ సంస్థలో చేరారు. గురువారం పార్టీ డివిజన్ కార్యాలయంలో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న సమక్షంలో బంగారు శ్రీను చేరారు. ఈ సందర్భంగా లింగన్న మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న నిర్బంధ రాజకీయాల మధ్య కమ్యూనిస్టు శక్తులను అంచుకు నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.ఇలాంటి సమయంలో ఉద్యమ శక్తులు చీలికలకు లోనవడం ప్రజా పోరాటాలను బలహీనపరచడమే తప్ప మరే ప్రయోజనం లేదని వ్యాఖ్యానించారు. స్వార్థ ప్రయోజనాలు, అంతర్గత విభేదాలు పేరుతో విప్లవ రాజకీయాలను చిన్నాభిన్నం చేసే ధోరణి ప్రజా ఉద్యమాలపై దెబ్బగా మారుతుందని అన్నారు. ప్రస్తుత సామాజిక–రాజకీయ పరిస్థితుల్లో కార్మిక, రైతు, పేద ప్రజల సమస్యలు తీవ్రంగా ఉన్నప్పటికీ వాటిపై ఐక్య పోరాటం నిర్మించాల్సిన అవసరం మరింత పెరిగిందని, విప్లవ సానుభూతిపరులు, మేధావులు, ప్రజా శక్తులు ఐక్యంగా ముందుకు రావాల్సిన సమయం ఇదేనని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన బంగారు శీను మాట్లాడుతూ తాను 2017 నుండి ఉద్యమంలో కొనసాగు తున్నానని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో విభజన కంటే ఐక్యతే అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చిర్ర యాకన్న, దొన్నెకే రాములు, ఎల్లయ్య, కొమురయ్య, జక్కు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ క్రీడల్లో జోరు

## కొనసాగిస్తూన్న వరంగల్ కమిషనరేట్

**హన్మకొండ మహా:** సైబారబాద్ కమిషనరేట్ లో ప్రారంభమైన రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు మూడవ రోజు గురువారం కూడా అదే జోరును కోనసాగిస్తున్నారు. ఈ క్రీడల్లో ఇప్పటి వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన క్రీడాకారులు మొత్తం 42 పతకాలను సాధించగా ఇందులో 9 స్వర్ణ పతకాలు, రంజిత పతకాలు 15, కాంస్య పతకాలు 18 వున్నాయి. ఇప్పటి వరకు సాధించిన పతకాల్లో ప్రధానంగా అర్చరీ క్రీడల్లో పోలీస్ క్రీడాకారులు అద్బుత ప్రదర్శన చేస్తూ ఈరోజు ఇండియన్ ఒలంపిక్ విభాగంలో ఎస్.ఐ అనిల్ కుమార్ స్వర్ణం గెలుచుకోగా, మరో క్రీడాకారుడు చలపతి కాంస్య పతకాన్ని సాధించాడు. ఇదే ఆర్చరీ క్రీడాంశంలో టీం విభాగం వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులు ఎస్.ఐ ఆనిల్ కుమార్, ఎస్.ఐ మహేందర్ కానిస్టేబుళ్ళు రాహుల్, చలపతి బృందం స్వర్ణ పతకాన్ని సాధించారు. మరో క్రీడాంశంలో హ్యామర్ త్రో లో కానిస్టేబుల్ సురేందర్ సవర్ణ పతకం గెలుచుకోగా, వెయిట్ లిప్పింగ్‌లో మహిళా కానిస్టేబుల్ భువనేశ్వరి రజిత పతకాన్ని సొంతం చేసుకుంది. పవర్ లిఫ్టింగ్ క్రీడలో కానిస్టేబుల్ కళ్యాణి రజితం, హెడ్ కానిస్టేబుల్ సుజాత, లత, కానిస్టేబుల్ సర్వేశ్ కాంస్య పతకాలను సాధించారు. ఆలాగే మరి కొన్ని క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులు వివిధ క్రీడల్లో ఫైనల్స్ చేరుకోవడంతో పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీం మేనేజర్ నాగయ్య క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.





## శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

**మహా వరంగల్ బ్యూరో:** భూపాలపల్లి జిల్లా రేగొండ మండల పరిధి లోని ప్రాచీన ప్రసిద్ధిగాంచిన కోడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి విగ్రహ పున: ప్రతిష్టాపన, తో పాటు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆహ్వానం మేరకు గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కుటుంబ సమేతంగా దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యేలకు ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రాలతో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను ఆశీర్వదించగా ఆలయ ఛైర్మన్ నాయినేని సంపత్ రావు కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే తో కలిసి ఆలయ పునః నిర్మాణ పనులను ఆలయ విశిష్టతను ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిషప్‌గా ఆర్డినేషన్ తీసుకున్న పాస్టర్ డేవిడ్ రాజ్

**తొర్రూరు మహా:** తొర్రూర్ మం డలం చర్లపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ దైవజనులు ధర్మా రపు డేవిడ్ రాజ్) బిషప్ గా ఆర్డినేషన్ తీసుకున్నారు విజయ వాడ గుణదల లో జరిగిన బిషప్స్ ఆర్డినేషన్ ప్రోగ్రాం ఆర్చ్ బిషప్ విక్రమ్ పాల్ అందజేశారు ఇంటర్నేషనల్ యాంగిల్ కన్ కమ్యూనియన్ ద్వారా జారీ చేయబడ్డ విలువైన గుర్తింపు సర్టిఫికెట్లను, ఆగాపే డయాసిస్ ద్వారా గుర్తింపు కలిగిన సర్టిఫికెట్లను దైవజనులకు అందించారు. ఈ అభిషేక కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా మోస్ట్ రెవరెండ్ డాక్టర్ ప్రియనాద్ తో పాటు ఆర్చి బిషప్ విక్రమ్ పాల్ హైదరాబాదులో ప్రముఖ బిషప్ లు అయిన బిషప్ వినోద్ కుమార్ బిషప్ వీరాజీ పంట ఇశ్రాయేలు బిషప్ పాలంగి జోసఫ్ మరియు విజయవాడ పట్టణానికి చెందిన సాల్వేషన్ ఆర్మీకి చెందిన మేజర్ సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాలలో జరిగే జాతీయ సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ

**తొర్రూరు మహా:** తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న డిగ్రీ కళాశాలలో మార్చి 13న కామర్స్ డిపార్ట్మెంట్ వారిచే నిర్వహించే జాతీయ సదస్సుకు ఉన్నత విద్య కళాశాల జాయింట్ డైరెక్టర్ల ను అనుమతించారు. అనంతరం డైరెక్టర్లు రాజేందర్ సింగ్ బాల భాస్కరరావు ల చేతుల మీదుగా నేషనల్ సెమినార్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి జిడిసి తొర్రూరు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాములు,నేషనల్ సెమినార్ డైరెక్టర్ డాక్టర్ జి. సుజాత, నేషనల్ సెమినార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఆర్ సునీల్,డాక్టర్ బి కృష్ణవేణి కల్చరల్ కమిటీ కన్వీనర్ హాజరైయ్యారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాములు పోస్టర్ ఆవిష్కరణ అనుమతించి నేషనల్ సెమినార్ ను జరుపుకొనుటకు అంగీకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# పసి హృదయాలను గెలుచుకున్న జనగామ కలెక్టర్

- జనగామ కలెక్టరేట్‌లో శిశు సంరక్షణా కేంద్రం ఏర్పాటు
- చిన్నారులతో కలిసి ప్రారంభించిన కలెక్టర్, డీసీపీ
- సంతోషాన్ని వ్యక్త పరుస్తున్న మహిళా ఉద్యోగులు





**జనగామ మహా:** చిన్నపిల్లలు ఉన్న మహిళా ఉద్యోగులు ఉద్యోగరీత్యా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే తమ పిల్లల్ని డే కేర్ సెంటర్ లో విడిచిపెట్టి నెలకు వేల రూపాయలను ఖర్చు చేస్తూ పిల్లల అలనా పాలన చూసుకోలేక వారు అనుభవించే మానసిక వేదన వర్ణనాతీతం. అంతా ఖర్చు చేసిన కూడా అక్కడ తమ పిల్లలు ఎలా ఉన్నారో అని అమ్మ మనసు విలవిలలాడుతూ ఉంటుంది. మరి కొంత మంది మహిళా ఉద్యోగులు తమ పిల్లలను అమ్మమ్మ, నానమ్మ దగ్గర వదిలి రావడం తప్పని పరిస్థితి. విధుల్లో నిమగ్నం అయినప్పటికీ పాపం ఆ తల్లి మనసు తమ చిన్నారి మీదకు లాగకుండా ఉండడం సహజం. అలాంటి తల్లుల బాధను తీర్చాలని వారు పని చేస్తున్న ఆఫీస్ లోనే తమ బిడ్డలను చూసుకునే వెసులుబాటు కల్పించాలన్న ఉద్దేశంతో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కలెక్టరేట్ లో వివిధ శాఖల్లో విధులు నిర్వహించే మహిళా ఉద్యోగుల చిన్నారుల కోసం కార్పొరేట్ స్థాయి లో ఉండేవిధంగా శిశు సంరక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 5 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలను మహిళా ఉద్యోగులు ఆఫీస్ కి వచ్చేటప్పుడు తమ తో పాటు తమ చిన్నారులని కూడా తీసుకవచ్చి వారిని సంరక్షించేందుకు కలెక్టరెట్ భవనం లోని గ్రౌండ్ ఫ్లోర్ లోని జి4 లో శిశు సంరక్షణ కేంద్రాన్ని అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేసారు. ఈ శిశు సంరక్షణా కేంద్రాన్ని



డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. అనంతరం కేంద్రం లో చిన్నారులు ఆడుకునేందుకు ఏర్పాటు చేసిన అట వస్తువుల పరికరాల్లో చిన్నారులు సంతోషం గా ఆడటం చూసి కలెక్టర్ తన సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ చిన్న పిల్లలు ఉన్న మహిళా ఉద్యోగులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలు ఆడుకునే ఆట వస్తువుల్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రం గా పెట్టాలని, చిన్నారులని జాగ్రత్త గా చూసుకోవాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆట వస్తువుల తో పాటు...చిన్నారులు ఏదైనా నేర్చుకునేలా బొమ్మల పుస్తకాలు, పలకలు, పెన్సిల్స్, డ్రాయింగ్స్ వస్తువు లు మొదలైన వాటిని కూడా కేంద్రం లో అందుబాటులో పెట్టాలన్నారు. తమ పిల్లల కోసం ఇంతగా అలోచించి మేము పని చేసే చోటే మా చిన్న పిల్లలు కూడా ఉండేలా వారి కోసం ఈ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ కు మహిళా ఉద్యోగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలు ఎలా ఉన్నారో అనే టెన్షన్ ఇక నుండి మాకు ఉండదని మహిళా ఉద్యోగులు తమ సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి కోదండ రాములు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కేయూలో తాత్కాలిక అధ్యాపక కొలువులు

**హన్మకొండ మహా:** గ్రేటర్ వరంగల్ నగరం లోని కాకతీయ విశ్వవిద్యాలయం వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 99 తాత్కాలిక బోధన సేవల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. వీటిలో జీవ రసాయన శాస్త్రం 2, జీవ సాంకేతిక శాస్త్రం 2, వృక్షశాస్త్రం 2, రసాయన శాస్త్రం 14, వాణిజ్య శాస్త్రం 15, కంప్యూటర్ సైన్స్ 11, ఇంగ్లీష్ 2, భూగర్భ శాస్త్రం 9, న్యాయ శాస్త్రం 1, గ్రంథాలయ శాస్త్రం 1, గణితం 6, సూక్ష్మజీవ శాస్త్రం 2, ఫార్మసీ 6, వ్యాయామ విద్య 6, భౌతికశాస్త్రం 8, రాజనీతి శాస్త్రం 2, మనోవిజ్ఞాన శాస్త్రం 2, సమాజ శాస్త్రం 1, గణాంకశాస్త్రం 1, తెలుగు 2, జంతు శాస్త్ర విభాగంలో 4 ఖాళీలు ఉన్నాయి. సంబంధిత సబ్జెక్టులో యాభై అయదు శాతం మార్కులతో స్నాతకోత్తర విద్య ఉత్తీర్ణతతో పాటు జాతీయ లేదా రాష్ట్ర స్థాయి అర్హత పరీక్షలు నెగ్గిన వారు, పరిశోధక పట్టా పొందిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను అవసరమైన ధ్రువపత్రాల నకళ్లతో జతచేసి ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కార్యాలయంలో సమర్పించాలి. ఎంపికైన వారికి బోధన పీరియడ్ కు 700 రూపాయల చొప్పున పారితోషికం చెల్లిస్తారని సమాచారం.



# సీఎం కప్‌కు ఎంపికైన వికాస్ యాదవ్

## అభినందించిన చిప్ప వెంకటేశ్వర్లు నేత

**వరంగల్ మహా:** మణి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ లో మాస్టర్ మణికంఠ ఇచ్చిన శిక్షణలో వేల్పుల వికాస్ యాదవ్ సీఎం కప్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కిక్ బాక్సింగ్ విభాగంలో వరంగల్ జిల్లా నుండి డిస్టిక్ లెవెల్ సెలక్షన్ బ్రిలియంట్ హైస్కూల్ లో జరుగగా కొత్తవాడ 23వ డివిజన్ ప్రాంతానికి చెందిన వేల్పుల రాణి, అనిల్ యాదవ్ ల ప్రథమ కుమారుడు ఏవీవీ హైస్కూల్ వరంగల్ లో 8 వ తరగతి చదువుతూ ఈ పోటీలకు ఎంపిక అవడం జరిగింది. గచ్చిబౌలి స్టేడియం, హైదరాబాద్ లో ఈ నెల 20, 21వ తేదీలో జరిగే ఫైనల్ పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వికాస్ యాదవ్ ను 23వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శాలువాతో సత్కరించి అభినందించారు. వికాస్ యాదవ్ చదువు తో పాటు క్రీడల్లో రాణించడం శుభ పరిణామం అని అన్నారు. వికాస్ యాదవ్ గతం లో ముంబై, గోవా, మధ్యప్రదేశ్, చెన్నై, కోల్కత్తా, హైదరాబాద్, ఖమ్మం వంటి ప్రదేశాలలో పాల్గొని అనేక మెడల్స్ సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సీఎం కప్ కూడా గెలిచి తెలంగాణ రాష్ట్రం లో వరంగల్ జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొల్లు సతీష్ కుమార్ , సురేష్, నంబి మురళి, దేవర రాము పాల్గొన్నారు.



# వైభవంగా శివాజీ జయంతి ఉత్సవాలు

## ఎమ్మెల్యే నాయిని ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

## ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ యువ నేత విష్ణు రెడ్డి





**హన్మకొండ మహా:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించబడ్డాయి. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన వీర శివాజీ యాత్ర"కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే నాయిని అల్లుడు కాంగ్రెస్ యువనేత విష్ణు రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం తో పాటు భారీ బైక్ ర్యాలీ ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. చారిత్రక ప్రసిద్ధి గాంచిన వేయి స్తంభాల దేవాలయం వద్ద ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ నగరంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ అదాలత్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకుంది. ర్యాలీలో యువత పెద్ద ఎత్తున పాల్గొని శివాజీ మహారాజ్ నినాదాలతో ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ముగింపు కార్యక్రమంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విష్ణు రెడ్డి మాట్లాడుతూ భారతీయ చరిత్రలో శివాజీ మహారాజ్ ఒక ధృవతార అని, ఆయన స్థాపించిన స్వరాజ్య పరిపాలన, కనబరిచిన దేశభక్తి నేటి తరానికి మార్గదర్శకమని కొనియాడారు. యువత శివాజీ పరాక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో జరిగిన ఈ యాత్ర సర్వమత సమ్మేళనంగా నిలిచిందన్నారు. అన్ని మతాలకు చెందిన ప్రజలు కులమతాలకు అతీతంగా పాల్గొని యాత్రను విజయవంతం చేయడం విశేషంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వేలాది మంది యువకులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా డెయిరీ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**హన్మకొండ మహా:** హనుమకొండ జిల్లా పరకాల ఇందిరా మహిళా డెయిరీ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు మరింత వేగవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల ఇందిరా మహిళా డెయిరీ పనుల పురోగతిపై డీఆర్డీఏ, సహకార శాఖల అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల ఇందిరా మహిళా డెయిరీకి సంబంధించిన పనుల పురోగతి, మహిళా సమాఖ్యకు ప్రభుత్వపరంగా అందించే సహాయ సహకారాలు, తదితర అంశాలపై డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి లు కలెక్టర్, ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు ఎలాంటి చర్యలు చేపట్టామో వాటి గురించిన సమగ్ర వివరాలు సిద్ధం చేయాలని డీఆర్డీవో మేన శ్రీను కు తెలియజేశారు. డెయిరీ కి సంబంధించిన సమగ్ర వివరాలు, ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిని గురించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని



అన్నారు. 25వేల లీటర్ల కెపాసిటి కలిగిన ప్రాసెసింగ్ ప్లాంట్ ను ప్రారంభోత్సవం చేసేవిధంగా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో డెయిరీ అభివృద్ధి పనుల పురోగతిలో అధికారులు వేగం పెంచాలన్నారు. అందులో భాగంగా నడికూడలో ఏర్పాటు చేస్తున్న బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ (బీఎంసీయూ) నిర్మాణ పనులు వేగవంతంగా మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. దామెర రోడ్డు నుండి డెయిరీ ప్లాంట్ వరకు సీసీ రోడ్డు



నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసి చర్యలు చేపట్టాలని పీఆర్ ఈఈ ఆత్మారామ్ కు తెలియజేశారు. రోడ్డు పనులను త్వరగా మొదలు పెట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ బీఎంసీ యూల ఏర్పాటుకు కావాల్సిన మిషనరీ, క్యాన్లు, వెహికల్ హైరింగ్ కోసం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అదనపు డీఆర్డీవో వెంకటేశ్వర్లు, డీపీఎం సరిత, ఏపీఎం దివాకర్ రాయ్, పాల్గొన్నారు.

# సమాజ మార్పుకు పంచ పరివార్






**మహా వరంగల్ బ్యూరో:** ప్రస్తుత సమాజంలో సమూల మార్పుకు ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పంచపరివర్తన్" పేరుతో ఐదు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అఖిల భారతీయ కార్యకారిణి సదస్యులు వారణాసి రామ్ మాధవ్ అన్నారు. ఆర్.ఎస్.ఎస్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వరంగల్ మహానగర శాఖ హంటర్ రోడ్ లోని ఒక ప్రైవేట్ వేడుకల మందిరంలో బుధవారం రాత్రి నిర్వహించిన ప్రముఖులతో సంభాషణ కార్యక్రమంలో రామ్ మాధవ్ ప్రసంగించారు. ఏ సంస్థ అయిన వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అంటే చాలా కష్టమని, చివరికి ఆస్తులు, భవనాలు మాత్రమే మిగులుతాయని, వీటన్నిటికీ భిన్నంగా ఆర్.ఎస్.ఎస్ దేశ ప్రజల ఆదరాభిమానాలు చూరగొని వందేళ్ళ ప్రయాణాన్ని సునాయాసంగా పూర్తి చేసికొందన్నారు. ప్రభుత్వ సహకారం లేకుండా ప్రజల సహకారంతోనే వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక సంస్థ ఆర్.ఎస్.ఎస్ అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సంఘం ఏం చేయనున్నదనే విషయాన్ని సమాజంలోని ప్రతిష్ఠిత వ్యక్తులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్.ఎస్.ఎస్ ను అర్థం చేసుకోవడం కష్టమని, అపార్థం చేసుకోవడం సులభం అన్నారు.ఆర్.ఎస్.ఎస్ ను డాక్టర్ హెడ్గేవార్ 1925లో స్థాపించాక 1950 వరకు 25 సంవత్సరాల పాటు దేశవ్యాప్తంగా విస్తరించడానికే సమయం పట్టిందన్నారు. అదే సమయంలో 1948లో గాంధీజీ హత్యారోపణ నెపం మోపి సంఘాన్ని ఆనాటి ప్రభుత్వం నిషేధించినా 1950 నుండి 1975 వరకు మరో 25 సంవత్సరాల పాటు స్వయంసేవకుల కృషితో ప్రజలకు చేరువయ్యేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని చురగొన్నదని అయినా కూడా రెండో సారి ఎమర్జెన్సీ సమయంలో సంఘం నిషేధానికి గురైందన్నారు. ఆ తర్వాత 1975 నుండి 2000 సంవత్సరం వరకు 25 సంవత్సరాల పాటు దేశంలో అన్ని క్షేత్రాలలో ఎదిగి ఆనాటి ప్రభుత్వ వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకొని ఆర్.ఎస్.ఎస్ దేశంలోనే ఒక ప్రభలమైన జాతీయ శక్తిగా ఎదిగి ఒక స్వయం సేవక్ ను ప్రధాని పీఠంపై కూర్చోబెట్టే స్థాయికి ఎదిగిందన్నారు. మతమార్పిడిలకు వ్యతిరేకంగా ఏకాత్మత యాత్రలు నిర్వహించి ప్రజల సంపూర్ణ సహకారంతో అయోధ్య ఉద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు. 2000 సంవత్సరం నుండి నుండి ఇప్పటివరకు ఆర్.ఎస్.ఎస్ కు దేశ ప్రజల సంపూర్ణ సహకారం లభిస్తుండటంతో మరోసారి స్వయం సేవక్ ప్రధాని పీఠాన్ని అధిరోహించి దేశాన్ని పట్టి పీడిస్తున్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు.ఇదే సమయంలో ఆర్.ఎస్.ఎస్ వందేళ్లు పూర్తి చేసుకోవడంతో సమాజ మార్పుకు మరింత కృషి చేయడానికి పంచపరివర్తన్ పేరుతో ఐదు విషయాలను సంస్కరించడానికి సంఘం పూను కొన్నది అన్నారు. వాటిలో మొదటిది సామాజిక సమరసత అన్నారు. కులాల, మతాల మధ్య ఐక్యత సాధించి, ఇంకా మిగిలిపోయిన అంటరానితనం లాంటి వాటిని పారద్రోలడానికి సంఘం వివిధ కార్యక్రమాలను రూపకల్పన చేసింది అన్నారు. రెండోది పర్యావరణ పరిరక్షణ. భౌతిక వాద జీవన ప్రభావం కారణంగా నష్టపోతున్న ప్రకృతిని సంరక్షించడానికి విస్తృతంగా మొక్కలు నాటడం, సింగల్ యూస్ ప్లాస్టిక్ ను వాడకుండా నిషేధించడం లాంటి కార్యక్రమాల్లో సమాజాన్ని భాగస్వామ్యం చేయడానికి సంఘం కృషి చేస్తుందన్నారు. మూడోది స్వదేశీ. మన మాతృభాష ,మన వస్త్రధారణ, మన సంస్కృతి, మన వినియోగించే వస్తువులన్నీ కూడా మనవై ఉండాలని అనేక కార్యక్రమాలు చేపడుతున్న దన్నారు. నాలుగోది పౌర విధులను ఆచరించడం. ప్రతి పౌరుడు స్వీయ క్రమశిక్షణతో, రాజ్యాంగ నియమాలను, చట్టాలను గౌరవిస్తూ జీవించాలని ఆర్.ఎస్.ఎస్ కృషి చేస్తుందన్నారు. ఐదవది కుటుంబ ప్రబోధన్. భారతీయ కుటుంబ వ్యవస్థను కాపాడుకోవడానికి చేయాల్సిన పనులను సమాజానికి తెలియజేసే పని ఆర్.ఎస్.ఎస్ చేస్తుందన్నారు. ఈ ఐదు విషయాలను సమాజంలోని ప్రతి వ్యక్తి పాటించేలా రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను సంఘం యోజన చేసిందన్నారు. ఇందులో సమాజమంతా భాగస్వాములై దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. చివరగా సబికులు అడిగిన పలు ప్రశ్నలకు రాం మాధవ్ సమాధానమిచ్చారుఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ వరంగల్ విభాగ్ సంఘ చాలక్ ఆచార్య చిలక మారి సంజీవ, వరంగల్ మహానగర్ సంఘచాలక్ డాక్టర్ బందెల మోహన్ రావు లతోపాటు నగరంలోని ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఆకేరు వాగులో వ్యక్తి గల్లంతు

**తొర్రూరు,మహా:** మండలంలోని జమస్థాపురం గ్రామానికి చెందిన నేతావత్ రవి అనే వ్యక్తి ప్రమాదవశాత్తు ఆకేరు వాగులో పడి గల్లంతు అయినా సంఘటన గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పాడిగెదలను తోలుకెళ్లిన రవి అనే రైతు ఆకేరువాగులోకి పాడిగెదలకు నీళ్లు తాగించేందుకు తోలుకెళ్లాగా, తిరిగి వాటిని బయటకు తీసుకవచ్చేందుకు "వాగులోకి దిగగా, ప్రమాదశాత్తు గుంతాలో పడి గల్లంతు అయ్యాడు, అతని ఆచూకీ కోసం స్థానికులు వేతు కుతున్నారు.



## వేయి స్తంభాల ఆలయంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం నందు గురువారం సాయంత్రం సనాతన ధర్మ పరిరక్షకుడు హిందూ సామ్రాజ్య స్థాపకుడు హిందూ సామ్రాట్ శ్రీ శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా తెలంగాణ అర్చక సమాఖ్య తెలంగాణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో ఆ మహానీయునికి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అర్చక సమాఖ్య ప్రధాన కార్యదర్శి తనుగుల రత్నాకర్ శర్మ తెలంగాణ అర్చక సమాఖ్య అర్బన్ అధ్యక్షులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి తో పాటు ఆకారపు కాశీ విశ్వేశ్వర దేవాలయ ప్రధాన అర్చకులు శివకుమార్ శర్మ , శ్రీ దుర్గేశ్వర స్వామి దేవాలయ అర్చకులు కొత్తపల్లి నిఖిలేష్ శర్మ కాజీపేట ఫాతిమా నగర్ ఏరియా శ్రీరామాలయ దేవాలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ స్వామి శ్వేతార్క మూల గణపతి దేవాలయంలో వైష్ణవ ఆలయాల ప్రధానార్చకులు టం టం దయాకర్ స్వామి టం టం వేణుగోపాలస్వామి లతోపాటు శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ అర్చకులు వరయోగ ప్రసాద్ వరయోగుల వెంకటేశ్వర్లు గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు శ్రీ వరయోగుల లక్ష్మణస్వామి లతోపాటు చాత్తాద శ్రీవైష్ణవ జిల్లా నాయకులు బట్టల బజార్ వాస్తవ్యులు జగన్ స్వామి స్థానిక గోవిందరాజుల గుట్ట వాస్తవ్యులు చెన్నూరి నటరాజ్ ల తో పాటు పెద్ద



ఎత్తున వివిధ దేవాలయాల నుండి అర్చకులు విచ్చేసి హన్మకొండ వేయి స్తంభాల దేవాలయం నందు పెద్ద ఎత్తున శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనమైన నివాళి అర్పించడం జరిగిందని వర యోగుల శ్రీనివాస స్వామి శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు తెలంగాణ అర్చక సమాఖ్య అర్చక జేఏసీ వరంగల్ అర్బన్ అధ్యక్షులు తెలిపారు.

# 10వ తరగతిలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంఈవోలు, హెడ్ మాస్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డాక్టర్ సత్య శారద , జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు పాల్గొని 10వ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఫలితాల మెరుగుదలకు పాఠశాల స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత హెడ్ మాస్టర్లను ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి,లేనిచో క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి ఆదేశించారు. ఎఫ్ ఆర్ ఎస్ తప్పని సరి అన్నారు. ఫేస్ రికగ్నైజ్డ్ సిస్టమ్ రోజువారీగా నివేదికలు స్క్రూటినీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమయం అత్యంత కీలకమైనదని, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ తీసుకుని సబ్జెక్ట్ వారిగా ప్రత్యేక క్లాసులు నిర్వహించి ఈ విద్యా సంవత్సరం ఉత్తీర్ణత పెంచుటకు ప్రతి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాలు కృషి చేయాలి జిల్లా కలెక్టర్ సూచించారు. ఎస్.ఏ--1, ఎస్.ఏ--2 పరీక్షల్లో విద్యార్థుల ప్రజ్ఞను విశ్లేషించి, సబ్జెక్ట్ వారీగా వచ్చిన మార్కుల ఆధారంగా తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థులు విద్య పట్ల ఆసక్తి కలిగేలా బోధన అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 10 వ తరగతి చదువుతున్న నీ విద్యార్థులు విద్యార్థిని విద్యార్థులు మాత్ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కలిపి 288 ఉన్నాయని, వీటిలో 9,492 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్ష రాయనున్నారు అని వారు తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల సమయం అత్యంత కీలకమని, ప్రణాళికల అమలు, పర్యవేక్షణ చర్యలు కచ్చితంగా తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి గారే కృష్ణమూర్తి, జిల్లా అకాడమిక్ మానిటింగ్ ఆఫీసర్ యు సృజన్ తేజ, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ అరుణ , కే శ్రీనివాస్ , విజయ్ కుమార్ , వేణుగోపాల్ , మండల



విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో 16 పీఎం శ్రీ స్కూల్స్ ఉండగా అందులోని పిల్లల సౌకర్యం స్పోర్ట్స్ తదితర అవసరాలకు ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ను ప్రణాళికబద్ధంగా ఖర్చు చేసి స్కూల్స్ ను ఆధునీకరించే విధంగా ఆకర్షణీయంగా ప్రభుత్వ పాఠశాలలు ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత స్కూల్ హెడ్మాస్టర్లను ఆదేశించారు.పిఎం శ్రీ స్కూల్స్ ఆధునికీకరణలో భాగంగా ఇంజనీరింగ్ వర్క్ పెండింగ్ ఉన్నట్లయితే ఉన్న నిధులను ఖర్చు చేసి పనులు పూర్తి చేయాలని టి డబ్ల్యూ ఈ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అరుణ్ కుమార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి డిఆర్ఓ విజయలక్ష్మి, డిఎస్డివో భాగ్యలక్ష్మి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ అధికారి ఇజ్జగిరి తో పాటు పీఎం శ్రీ స్కూల్ హెడ్మాస్టర్ పాల్గొన్నారు.

# మిర్చి నాణ్యతపై రైతులకు అవగాహన కల్పించాలి

**వరంగల్, మహా:** మిర్చి సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఎనుమాముల మార్కెట్ యార్డులో మిర్చి రాబడులు, నాణ్యత, ధరల పరిస్థితిపై సమీక్ష నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్ రావు జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ , మార్కెట్ కమిటీ కార్యదర్శి ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ ప్రెసిడెంట్ రవీంద్రెడ్డి, వేద ప్రకాష్, వెల్ది సాంబయ్య, మార్కెట్ కార్యదర్శి మల్లేశం లతో సమావేశమయ్యారు.ప్రస్తుతం మార్కె ట్‌లో మంచి ధరలు నమోదవుతున్నప్పటికీ, తేమతో కూడిన మిర్చి తీసుకురావడం వల్ల రంగు మారి నాణ్యత తగ్గుతోందని పేర్కొన్నారు.



దీంతో ఇతర రాష్ట్రాలు, విదేశీ వ్యాపారులు కొనుగోలుకు నిరాసక్తత చూపుతున్నారని తెలిపారు. రైతులు సరైన ధర కోల్పోకుండా నాణ్యతపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.మిర్చి సంచుల బరువు 49 కిలోలకు మించకుండా తీసుకురావాలని, అలా చేస్తే ఎగుమతి, కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు లభిస్తాయని వివరించారు. గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని సంబంధిత అధికారులను ఆదేశిం చారు.మార్కెట్‌కు సరుకు తరలించే ముందు ఇతర మార్కెట్లలో ధరలు తెలుసుకోవాలి.తేమ, చెత్త లేకుండా శు భ్రంగా ఆరబెట్టిన మిర్చినే అమ్మకానికి తీసుకురావాలి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఎనుమాముల మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు